నామినేషన్‌కు తరలిన గులాబీదండు

- పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి
- ముజామ్మిల్ ఖాన్‌కు రెండుసెట్లు సమర్పణ
- కలెక్టరేట్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ

పెద్దపల్లి, మార్చి 19(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు వెంటరాగా పెద్దపల్లికి చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దపల్లి, రామగుండం, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, దుర్గం చిన్నయ్యతో కలిసి పెద్దపల్లి కలెక్టరేట్‌లోని ఎన్నికల కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. కలెక్టరేట్ నుంచి పెద్దపల్లి బస్టాండ్ వరకు గులాబీ శ్రేణులతో కలిసి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ రోడ్ షో నిర్వహించి పెద్దసంఖ్యలో తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కొప్పలను పార్లమెంట్‌కు పంపాలె

కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ లను అమలు చేయకుండా 100 రోజుల్లోనే ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకున్నది. తెలంగాణలో అన్ని వర్గాలను మోసం చేసింది. బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలోనే సబ్బండ జనులు సంతోషంగా ఉన్నరు. ప్రజలు విజ్ఞత తో ఓటేసి కొప్పులను ఆశీర్వదించి పార్లమెం ట్‌కు పంపిం చాలె.

దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

ఇక్కడ పదవులు..బయట కంపెనీలు

పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో మూడు తరాలుగా కాకా కుటుంబం పదవులు అనుభ విస్తున్న ది. ఎన్నికలు రాగానే కంపెనీలు పెడ తామని నిరు ద్యోగులకు ఆశ చూపు తది. తీరా గెలిచి న వెంటనే నియోజక వర్గంలో కాకుండా బయట కంపెనీలు పెడుతూ నిండా ముంచుతున్నది. ఆ కుటుంబాన్ని ఒడించి కొప్పులను గెలి పిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతది.

-దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలె..

ఎమ్మెల్యే ఎన్నికల వేళ కాంగ్రెస్ అధికారమే పర మావధిగా అడ్డగోలు హామీలు ఇచ్చింది. వంద రోజు ల్లోనే నెరవేరుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రగల్భాలు పలికిండు. ఇప్పుడు నిధులేవని సాకు చూపుతూ వాయిదా వేస్తున్నడు. ఢిల్లీకి డబ్బు సంచులు తర లిస్తూ తెలంగాణను లూటీ చేస్తున్నడు. ఓట్లపై ఉన్న శ్రద్ధ ప్రజల కష్టాలపై లేదు. ప్రభుత్వం 420 హామీ లను నెరవేర్చేదాకా.. బీఆర్ఎస్ వెంట పడుతుంది. అందుకే ప్రజలు ఈ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల గొంతుకైన బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలె.

- మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్

అబద్ధాల పునాదులపై అధికారం

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పేరిట అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టింది. మొన్నటి అసెంబ్లీ ఎన్ని కల్లో ఆ పార్టీకి ఓటేస్తే ఏం ఒరగబెట్టిందో మన కండ్ల ముందరే కనిపిస్తున్నది. రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ చేయలేదు. నీరందించకుండా పంట పొలాలను ఎండబెట్టింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నది. కానీ కేసీఆర్ తన పాలనలో గుంట భూమి కూడా ఎండనివ్వలేదు. ప్రజలు ఆలోచించాలె. కార్మికుడి బిడ్డ, ఉద్యమకారుడు కొప్పులను గెలిపించి కేసీఆర్ సారుకు గిఫ్టుగా ఇవ్వాలె.

-పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్.

మతతత్వ శక్తులను తరిమికొట్టాలె..

కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమీ చేయలేదు. కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేసింది. పొలాల్లో నీళ్లులేవు, పల్లెల్లో కరెంట్ లేదు. రైతుకు బోనస్‌లేదు. బీజేపీ కుల మతాల చిచ్చురేపి ప్రజలను విభజిస్తున్నది. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి మతతత్వ, కుట్రపూరిత శక్తులను తరిమికొట్టాలె.

- కోరుకంటి చందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

కొప్పలను గెలిపించేందుకు మీరు సిద్ధమా..

ఈ ఎన్నికల్లో ఈశ్వరన్నను గెలిపిం చుకో వడానికి నేను సిద్ధంగా ఉన్న..మీరు సిద్ధమే నా? కొప్పుల గెలువాలంటే కార్య కర్తలు కష్టపడి పనిచేయాలె. ఇంటింటికీ వెళ్లి కాంగ్రె స్ మోసాలను వివరించాలె. కలిసికట్టుగా పోరాడి బీఆర్ఎస్ శ్రేణులను భయభ్రాంతు లకు గురి చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలె. ఇక్కడి ఓ ధన వంతుల కుటుంబం స్వప్ర యోజనాల కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తు న్నది. గెలిచిన తర్వాత సమస్యలు వదిలి వ్యాపారాలను కాపాడుకోవడంలోనే బిజీగా ఉంటది. ప్రజలు ఆలోచించి ఓటేసి మన కష్ట సుఖాల్లో తోడుగా ఉండే ఈశ్వరన్నను భారీ మెజార్టీతో గెలిపించాలె.

-దాసరి ఉష, బీఆర్ఎస్ నాయకురాలు

కాకా కుటుంబం ఒక్క పరిశ్రమ పెట్టలేదు..

కాకా కుటుంబాన్ని ఎన్నో ఎండ్ల సంది ఆదరిస్తే ఒరిగిందేమీలేదు. ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేదు. గెలిచిన వెంటనే హైదరా బాద్‌కు వెళ్లిపోతరు. సొంత పనులను చక్క బెట్టుకుంటూ ప్రజల కష్టాలను గాలికొదిలే స్తరు. నిరుద్యోగులను మోసం చేస్తున్నరు. వ్యాపారాలను కాపాడుకొనేందుకే ఎన్నికల్లో పోటీ చేస్తున్నరు. నియోజకవర్గ ప్రజలు నీళ్లు లేక అల్లాడుతుంటే వివేక్ మాత్రం కొడు కును ఎంపీ చేసేందుకు ఊర్లు తిరుగుతు న్నడు. ప్రజలు ఆలోచించాలి. ప్యారాచూట్ లీడర్లను తరిమికొట్టి నికార్సయిన ప్రజా సేవకుడు కొప్పుల ఈశ్వర్‌కు పట్టంగట్టాలె.

- ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు

ఉపాధిహామీ కూలీలకు గాయాలు

- పనులు చేస్తుండగా మీద పడిన బండరాయి

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్19: మండ లంలోని సుద్దాల గ్రామంలో ఉపాధిహామీ పనులు చేస్తుండగాపై నుంచి బండ రాయి పడడంతో ఈజీఎస్ కూలీలకు గాయాలు అయ్యాయి. గ్రామంలోని పెద్దమ్మ కుంట చెరువులో శుక్రవారం ఉపాధిహామీ పథ కంలో భాగంగా పనులు చేస్తుండగా పై నుంచి బండరాయి పడింది. ఈ సంఘట నలో ముగ్గురు ఉపాధిహామీ కూలీలకు గాయాలయ్యాయి. అధికారులు వెంటనే గాయపడ్డ వారిని కరీంనగర్ దవఖానకు తర లించి, చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం ఏమి లేదని వైద్యులు చెప్పారని పంచాయతీ కార్యదర్శి మహేందర్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE 1st JUNIOR CIVIL JUDGE, CITI CIVIL COURT AT : SECUNDERABAD
O.S.No. 1073 OF 2022
Between:
A.Chand Basha & Another ...Plaintiffs
AND
Muthyam Ravinder Goud & Another ...Defendants
NOTICE
To
Muthyam Ravinder Goud
S/o. Late Muthyam Agaiah Goud,
Aged about 45 Years, Occu: Agriculture,
R/o H.No: 4-54, Kammariguda, Kamanpur Mandal, Julepally, Kareemnagar (Dist.)
Please take notice that the above named Plaintiffs filed the above case for Perpetual Injunction U/S26 R/W Order VII Rule 1& 2 of CPC against the defendants which is posted on 01-05-2024, for your appearance. Therefore you are hereby adivised to appear before the said Hon'ble Court on 01-05-2024 at 10:30 AM either in person or through an advocate, failing which the matter will be decided exparte.
(By order of the Court)
Sd/- V. VARA PRASAD, ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF
g2, Divya Mansion, 2nd Cross Uttam Nagar, Safilguda, Malkajgiri, Hyderabad-47

ప్రకటన
ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, సూర శంకరమ్మ, W/o. అశోక్, Age: 36, Occ: Business, H.No. 6-6/2, ఒడ్డెర కాలని, జిడిసగర్ మండలము పాలకుర్తి, జిల్లా: పెద్దపల్లి, కోడ్ నెం. 2008011 గ్రామకంఠంలోని G.D నగర్ లోకాలిటిలోని ఆర్‌సిసి కప్పు గల ఇంటి నెం. 9-111 (Assessment No. 1926) లోని విస్తీర్ణము: 678.94 చ॥గ॥ ల సరియగు 567.68 చ.మీ స్థలంలో (12) సం॥ క్రితం నిర్మించబడిన 704 చదరపు అడుగుల ఆర్.సి.సి. కప్పు గల ఇల్లు లో కల ఈ హద్దులు.
తూర్పు: GP రోడ్డు
పడమర: K. ఐలయ్య గారి ఖాళీస్థలము
ఉత్తరం: బత్తిని శ్రీనివాస్ గారి ఖాళీ స్థలము
దక్షిణం: S. పెద్ద మల్లయ్య గారి ఖాళీ స్థలము
కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558.

ప్రకటన
ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, జంగ సతీష్, S/o. రాయలింగు, వయస్సు: 34, Occ: Business, H.No. 5-119, గుడిపల్లి గ్రామము, మండలము: పాలకుర్తి, జిల్లా: పెద్దపల్లి, గుడిపల్లి గ్రామము (కోడ్ నెం. 2007027) యందలి ఆర్.సి.సి. కప్పు (Semi Finished) గల ఇల్లు సర్వే నెంబరు 8 (House Number Not Allotted) విస్తీర్ణము: 333.33 చదరపు గజములు సరియగు 278.70 చదరపు మీటర్ల గల స్థలములో నూతనంగా నిర్మించబడిన 978.00 చదరపు అడుగుల ఆర్.సి.సి. కప్పు గల ఇంటికి ప్లాను జతపరిచిన ప్రకారము హద్దులు, లో కల ఈ హద్దులు.
తూర్పు: మామిడాల మల్లయ్య గారి ఖాళీస్థలము
పడమర: తన్నీరు వెంకటి గారి ఖాళీస్థలము
ఉత్తరం: ఆకారపు శ్రీనివాస్ రెడ్డి గారి ఖాళీ స్థలము
దక్షిణం: రోడ్డు
కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558.

ప్రకటన
ఇందుమూలముగా తెలియజేయునదేమనగా శ్రీ గంట అనిల్ తండ్రి: గంట ఎల్లయ్య వయస్సు: 21సం॥లు, వృత్తి: బిజినెస్, ఇ.నెం. 1, కుర్మపల్లి గ్రామము మండలము పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి రాగినేడు H/o. కుర్మపల్లి గ్రామము (కోడ్ నెంబరు 2016005) యందలి ఆర్.సి.సి. మరియు ఏ.సి.షీట్ కప్పు గల ఇల్లు నెంబరు 5-52/D, విస్తీర్ణం: 605.00 చదరపు గజములు సరియగు 505.85 చదరపు మీటర్లు గల స్థలములో (10) సంవత్సరము క్రితం నిర్మించబడిన 389.37 చదరపు అడుగుల ఆర్.సి.సి. ఇల్లు మరియు 325.99 చదరపు అడుగుల ఏ.సి. షీట్ మరియు 244.49 చదరపు అడుగుల ఏ.సి.షీట్ వరండా మరియు 40.00 చదరపు ఆర్.సి.సి. టాయిలెట్స్‌కు నిర్మాణత ఇంటికి గల హద్దులు:
తూర్పు: దానము చేసిన వారి ఖాళీ స్థలము
పడమర: రోడ్డు
ఉత్తరం: రోడ్డు
దక్షిణం: దానము చేసిన వారి ఖాళీ స్థలము
కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558.

ప్రకటన
ఇందుమూలముగా తెలియజేయునదేమనగా శ్రీ మొహమ్మద్ సర్వర్ పాషా తండ్రి: అబ్దుల్ ఖాదర్, వయస్సు: 43 సం॥లు, వృత్తి: బిజినెస్, ఇ.నెం. 8-8, బసంత్‌నగర్ గ్రామం, పాలకుర్తి మండలం పెద్దపల్లి జిల్లా. పొట్యాల గ్రామము (కోడ్ నెంబరు 2007004) పరిధిలోని గ్రామ కంఠంలోని ప్లాట్ నెంబరు 386 (పార్ట్) విస్తీర్ణము: 242.00 చదరపు గజములు సరియగు 202.94 చదరపు మీటర్లు, గల ఖాళీ స్థలమునకు ప్లాన్ జతపరిచిన ప్రకారం హద్దులు:
తూర్పు: స్వామి గారి ఖాళీ స్థలము
పడమర: సి.సి.రోడ్డు
ఉత్తరం: నీల సాయి గారి ఖాళీ స్థలము
దక్షిణం: గట్టయ్య గారి ఖాళీ స్థలము
కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కమాన్‌పూర్, ఏప్రిల్ 19: రొంపి కుంట సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 7 గం.ల నుంచి 11 గం.ల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రాజేంద్రకుమార్ తెలి పారు. మరమ్మతులతోపాటు విద్యుత్ తీగల కింద చెట్ల కొమ్మలు తొలగింపు జరుగుతుందని, అంతరాయానికి విని యోగదారులు సహకరించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం

- కక్షసాధింపు చర్యలు మానుకోవాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి, ఏప్రిల్19(నమస్తే తెలంగాణ): బీఆర్ ఎస్ పాలనలో పోలీసులు ఉన్నతంగా ఉండేవారనీ, కాంగ్రెస్ పాలనలో కక్ష సాధింపు చర్యలకు పాల్ప డుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ లులో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా ధర్మారం మండలం ఇన్‌ఛార్జి సల్వాజీ మాధవరావును కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శిం చారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు.

సుల్తానాబాద్, ఏప్రిల్ 19 సుల్తానాబాద్ మున్సిపల్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గొట్టం లక్ష్మి మల్లయ్య ఇంట్లో పోలీసులు సోదాలు పేరిట భయ భ్రాంతులకు గురిచేయడాన్ని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఖండించారు. లక్ష్మి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేసుకుని రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో మహిళలు ఉండగా ఎలాంటి సెర్చ్ వారంట్లు, మహిళా పోలీసులు లేకుండా ఎలా సోదాలు చేస్తారని ప్రశ్నించారు. పోలీసులు ఇష్టారా జ్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ పార్టీ కార్యకర్తలు ప్రాణాలే పణంగా పెట్టిన పోరాట యోధులన్నారు. ఈశ్వర్ వెంట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, రామ గుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, దాసరి ప్రశాంత్‌రెడ్డి, దాసరి ఉష, తాళ్ళపెల్లి మనో జ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబంతో మాట్లాతున్న కొప్పల ఈశ్వర్

పెద్దపల్లికి తరలిన గులాబీ శ్రేణులు

ధర్మారం,ఏప్రిల్19: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ శుక్రవారం నామినేషన్ వేయగా, ఆయనకు మద్దతుగా ధర్మారం మండలం నుంచి ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. సుమారు వెయ్యి మంది కార్యకర్తలు, వాహనాల్లో పెద్దపల్లికి తరలి వెళ్లారు. ఆయనను కలిసి శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం అక్కడ నిర్వహించిన రోడ్‌షోకు హాజర య్యారు. అక్కడకు తరలి వెళ్లిన వారిలో నంది మేడారం,పత్తిపాక ప్యాక్స్ చైర్మన్‌లు ముత్యాల బలరాంరెడ్డి,నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్‌లుచొప్పరి చంద్రయ్య, కోమటిరెడ్డి మల్లా రెడ్డి,పార్టి సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు,ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, దాడి సదయ్య,బెల్లాల రోజారాణి లక్ష్మణ ప్రసాద్,మిట్ట తిరుపతి,గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,మోత సుజాత కనకయ్య,భూక్య సరిత రాజు నాయక్,పార్టి ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టి గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు ఉన్నారు.

సంఘ సేవకులకు బూస ట్రస్టు సత్కారం

కోల్‌సిటీ, ఏప్రిల్ 19: వివిధ రంగాలలో సేవలందిస్తున్న పలు వురు సంఘ సేవకులను బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు సత్కరించింది. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఓ ఫంక్షన్ హాలులో శుక్రవారం ట్రస్టు ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రం నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్యను సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. 56సార్లు రక్తదానం చేసి అవగాహన కల్పిస్తున్న కొండపర్తి నరహరిని సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. నిరుపేదలకు సాయం చేస్తున్న పద్మశాలీ సేవా సం ఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్‌ను సేవా మిత్ర అవార్డుతో ఘనంగా సన్మానించారు. కళాకారులను ప్రోత్సహించేందుకు రూ.50వేల చెక్కు అందజేశారు. రసజ్ఞ అనే విద్యార్థినిని దత్తత తీసుకొని ఏడాది అయ్యే ఖర్చుల కింద రూ.5వేలు అందజేశారు. మంథనికి చెందిన మరో పేద విద్యార్థికి రూ.5వేలు అందజేసినట్లు ప్రదీప్‌కుమార్ తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురిని ట్రస్టు తరపున అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు శ్రావణి, ప్రదీప్, ప్రవీణ్‌కుమార్, సామాజికవేత్త దేవి లక్ష్మీనర్సయ్య, గుమ్మడి రాజ్‌కుమార్, కోటేశ్ గౌడ్, మహేందర్, భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

సుల్తానాబాద్‌రూరల్,ఏప్రిల్19: ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని జిల్లా సహకార అధికారి శ్రీమాల అన్నారు. మండలంలోని రెబ్బల్‌దేవుపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగొలు కేంద్రాన్ని శుక్రవారం డీసీవో శ్రీమాల సంద ర్శించారు. ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగొలు విషయంతో పాటు ఎండ తీవ్రత ఎక్కు వగా ఉన్నందున తగు సూచనాలు, సలహాలను చేశారు. అనం తరం రైతులకు, హమాలీలకు మజ్జిక ప్యాకేట్లను పంపిణి చేశారు. ఆఫీస్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, సంఘం కార్యదర్శి రమేశ్, రైతులు, సంఘం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వృద్ధురాలు ఆత్మహత్య

ఓదెల, ఏప్రిల్ 19: ఓదెలకు చెందిన చింతం లక్ష్మి(74) శుక్ర వారం తెల్లవారుజామున బావి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివ రాలిలా ఉన్నాయి. లక్ష్మి వృద్ధాప్యంతో బాధ పడుతూ తరుచూ అనారోగ్యానికి గురవుతూ వస్తుంది. ఈ క్రమంలో జీవితం పై విరక్తి చెంది తెల్లవారుజామున ఊరు చివరన గల బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె కొడుకు రమేశ్ ఫిర్యాదు చేశారు.

ముందస్తుగా బడిబాట

జ్యోతినగర్, ఏప్రిల్ 19: ఎన్టీపీసీ పట్టణ పరిధి ప్రగతినగర్‌లో శుక్రవారం ఖాజిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు డు సత్యనారాయణ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ రామ్‌కుమార్ ముందస్తుగా స్థానిక ప్రగతినగర్‌లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.

పుడ్ పాయిజన్‌తో విద్యార్థులకు అస్వస్థత

సుల్తానాబాద్, ఏప్రిల్ 19 : పుడ్ పాయిజన్‌తో 35 విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన సుల్తానాబాద్‌లో వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి సుల్తా నాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రీనగర్‌లో ఉన్న తెలంగాణ సోషల్ వేల్‌ఫేర్ స్కూల్‌లో గురువారం ఉదయం విద్యార్థులకు టిఫిన్ లో బోండా వడ్డించారు. అది తిన్న వెంటనే విద్యార్థులకు కడుపులో మంటలు రావడం తో హెల్త్ ఆఫీసర్ ప్రాథమికంగా టాబ్లెట్లతో సరిపెట్టారు. విద్యార్థులకు సాయంత్రం వరకు అదేవిధంగా కడుపులో మంటలు రావడంతో గుట్టు చప్పుడు కాకుండా గురు వారం రాత్రి ఆటోలో సుల్తానాబాద్ ప్రభు త్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స అందిన తర్వాత 35 మంది నుంచి 33 మంది కోలుకోగా, ఇద్దరి పరిస్థితి విష మించింది. శుక్రవారం ఉదయం విద్యా ర్థులు సాత్విక్, గౌతమ్‌లను ప్రభుత్వ దవా ఖానకు తరలించారు. ఈ విషయంలో వెలు గులోకి రావడంతో స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రభుత్వ దవాఖానకు చేరుకుని వివరాలు సేకరించారు. విద్యార్థులతో మా ట్లాడి జరిగిన సంఘటన గురించి తెలుసు కున్నారు. ఈ విషయంపై స్థానిక బీఆర్ఎస్ నేత రాష్ట్ర నాయకులురాలు దాసరి ఉష దవాఖానకు చేరుకొని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటనపై అధికారులు గానీ, రాజకీయ నాయకులు గానీ స్పందిం చక పోవడం బాధాకరమన్నారు. విషయా న్ని బయటకు పోక్కకుండా వ్యవహరిం చడం దారుణమన్నారు. గురుకుల పాఠశాల లకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సౌక ర్యాలు కల్పించిందని, కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాత అంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులు త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు.

అవగాహన ఉండాలి

మంథని, ఏప్రిల్19: హోం ఓటింగ్‌పై పాటించా ల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మంథని సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వీ హనుమా నాయక్ అన్నారు. శుక్రవారం మంథని ఆర్డీవో కార్యాల యంలో పోలింగ్ అధికారులకు హోం ఓటింగ్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భగా సహాయ రిటర్నింగ్ మట్లాడుతూ, 85 సంవత్స రాలు పై బడిన సీనియర్ సిటిజన్స్, పీడబ్ల్యూడీగా ఆన్‌లైన్‌లో మార్క్ చేయబడిన ఓటర్లు ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం మే 3 -6 వరకు మొదటి విడత హోం ఓటింగ్ కార్యక్రమం జరుగు తుందని తెలి